# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 114 పేజీలు - 6 మంగళవారం 18 మార్చి 2025


## కన్నడ నటి గోల్డ్ స్మగ్లింగ్ కేసు విచారణ..

# రన్యారావుకు దక్కని ఊరట..!

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, 17:** గోల్డ్ స్మగ్లింగ్ కేసులో కన్నడ నటి రన్యారావు అరెస్టయి.. ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై సోమవారం విచారించింది. కేసు విచారణను ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసిన న్యాయస్థానం.. అప్పటిలోగా అభ్యంతరాలు దాఖలు చేయాలని డీఆర్ఐ తరఫు న్యాయవాదిని ఆదేశించింది. ఈ నెల 14న ఆర్థిక నేరాల ప్రత్యేక కోర్టు.. రన్యారావుపై ఉన్న అభియోగాలు తీవ్రమైనవి పేర్కొంటూ బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. న్యాయమూర్తి విశ్వనాథ్ సీ గౌదర్ నేతృత్వంలోని కోర్టు, నటిని జ్యుడీషియల్ కస్టడీకి ఇచ్చేందుకు కోర్టు అంగీకరించింది. దాంతో ఆమె బెయిల్ కోసం సెషన్స్ కోర్టును ఆశ్రయించారు. మార్చిన బెంగళూరులోని అంతర్జాతీయ విమానాశ్రయంలో రూ.12.56కోట్ల విలువైన 14.2 బంగారాన్ని రన్యారావు నుంచి డీఆర్ఐ స్వాధీనం చేసుకుంది.



## తెలంగాణ ప్రతినిధుల లేఖలకు

# ఆమోదం

- వారానికి రెండు రోజులు

బ్రేక్‌కు టిటిడి అనుమతి

**తొలి అక్షరం/తిరుమల, మార్చి 17:** తెలంగాణ ప్రజాప్రతినిధులకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి శుభవార్త వినిపించింది.. వారానికి రెండు సార్లు తెలంగాణ నేతల సిఫార్సు లేఖలు అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్

వివరాలు 2లో



## రూ.6 వేల కోట్లతో

# 'రాజీవ్ యువ వికాసం'

☛శాసనసభ ప్రాంగణంలో ప్రారంభించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్, మార్చి 17:** రాష్ట్రంలో ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఆలోచనతో రూ.6 వేల కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం 'రాజీవ్ యువ వికాసం' కార్యక్రమాన్ని చేపట్టిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు. స్వయం ఉపాధి కింద అసలైన, అర్హులైన నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ పథకం ప్రయోజనం చేకూరాలని స్పష్టం చేశారు. జూన్ 2వ తేదీన 5 లక్షల మంది లబ్దిదారులను ప్రకటిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువతీ యువకులకు ఆర్థిక సహాయం అందించడానికి ఉద్దేశించిన 'రాజీవ్ యువ వికాసం' కార్యక్రమాన్ని శాసనసభ ప్రాంగణంలో ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో పాటు మంత్రివర్గ సహచరులు, ఆయా రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధుల సమక్షంలో ముఖ్యమంత్రి

వివరాలు 2లో




## బీసీ బిల్లు దేశానికే

# రోల్ మోడల్

## తెలుగు వర్సిటీకి

# సురవరం ప్రతాపరెడ్డి పేరు

- ☛బిల్లును ఆమోదించిన తెలంగాణ శాసనసభ
- ☛చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు పొట్టి శ్రీరాములు పేరు
- ☛కేంద్ర మంత్రులకు సిఎం రేవంత్ సూచన



**తొలి అక్షరం/హైదరాబాద్, మార్చి 17:** తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరుకు బదులు.. సురవరం ప్రతాపరెడ్డి పేరు పెడుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప్ రెడ్డిపేరు పెట్టాలని రాష్ట్ర గత శాసనసభ

వివరాలు 2లో

## ఉగ్రవాదంపై

# ఉమ్మడి పోరు

☛భారత్-న్యూజిలాండ్ నిర్ణయం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, 17:** ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, ఉగ్రవాదంపై సమష్టి పోరాటానికి భారత్-న్యూజిలాండ్ నిర్ణయించాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఉభయదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత మెరుగు పరచుకోవడం, అంతర్జాతీయ సవాళ్లను కలిసికట్టు-గా ఎదుర్కోవాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. న్యూజి లాండ్ ప్రధాని క్రిష్టోపర్ లక్సన్ తో భేటీ- అనంతరం ఉభయులూ సంయుక్తంగా మీడియా

వివరాలు 2లో

## తెలంగాణలో పిచ్చోడి చేతిలో

# రాయిలా పాలన

- ☛మాపై నిందలు మోపినప్పుడు మేం ఎన్నో బాధలు పడ్డాం..
- ☛మాకు కుటుంబాలు ఉన్నాయ్.. వారు గతంలో ఎన్నో బాధలు పడ్డారు
- ☛రెవెన్యూను సాధించడంలో రేవంత్‌రెడ్డి ఘోర విఫలం
- ☛రేవంత్‌రెడ్డి భాష జుగుప్సాకరం : అసెంబ్లీలో కేటీఆర్ ఫైర్



**తొలి అక్షరం/హైదరాబాద్, మార్చి 17:** గతంలో రేవంత్‌రెడ్డి తన పట్ల చేసిన వ్యాఖ్యలపై మా కుటుంబాలు ఎంతగానో బాధపడ్డాయని, మాకు కుటుంబాలు ఉన్నాయనే విషయాన్ని మరిచి ఎన్నోసార్లూ ఇష్టారీతిన విషయాన్ని మాజీమంత్రి కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయి మాదిరి తయారైందని ఘాటువ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో నిర్వహించి చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి టార్గెట్‌గా పలు కామెంట్స్ చేశారు. రేవంత్ రెడ్డి అప్రూవర్‌గా మారి.. తన పాలన అట్టర్ ఫ్లాప్ అని తానే చెప్పారన్నారు. 71 వేల కోట్లు రెవెన్యూ తీసుకురాలేమని రేవంత్ ఒప్పుకున్నారన్నారు. 2014లో రేవంత్ లాంటి మూర్ఖుడు సీఎం అయి ఉంటే.. తెలంగాణ వెనక్కి పోతుందన్న సమైఖ్యాంధ్రనేతల మాటలు నిజం అయ్యేవన్నారు. 'కుటుంబాలు మాకు లేవా.. పిల్లలు మాకు లేరా? రేవంత్‌కే ఉన్నారా? నాకు అడ్డమైనవారితో లింకులు పెట్టిన నాడు.. మా కుటుంబాలు బాధ పడలేదా? ఢిల్లీలో రేవంత్ రెడ్డి దూకిన గోడలు, హైదరాబాద్‌లో దాటిన రేఖలు, వాణిలు బయట పెట్టాలా? పిచ్చి పనులకు చేస్తున్నారు కాబట్టే.. సీఎంను ప్రజలు తిడుతున్నారు.. దానికి ఎవరు ఏం చేస్తారు? నిండు సభలో బట్టలు విప్పి కొడాతమని రేవంత్ బజారు భాష మాట్లాడారు' అంటూ ఫైర్ అయ్యారు. మెదటి ఏడాదిలో రేవంత్ రెడ్డికి పాస్ మార్కులు కూడా రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రేవంత్ ఒప్పుకున్నారన్నారు. సంపద సష్టించే జ్ఞానం, తెలివి రేవంత్ రెడ్డికి లేదని విమర్శించారు. రాష్ట్రాన్ని క్యాన్సర్ రోగితో పోల్చితే.. తెలంగాణ పెరుగుతుందా అని ప్రశ్నించారు. కేంద్రంతో సఖ్యతగా ఉండి.. నిధులు సాధిస్తానని ఎంత తెచ్చారని నిలదీశారు. కేసీఆర్‌పై కోపంతో.. రైతులను గోస పెడుతున్నారని ఫైర్ అయ్యారు. గాసిప్స్ బంద్ చేసి.. రేవంత్ రెడ్డి గవర్నరెన్స్‌పై దృష్టి పెట్టాలని హితవుపలికారు. పదిహేనేళ్ళగా రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్‌లో పత్తాలు ఆడేవారితో గాసిప్స్ నడపటం అలవాటంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్ర బడ్జెట్ గురించి చెప్పమంటే.. సీఎం ఢిల్లీకి పంపే మూటల లెక్కలు చెప్తున్నారన్నారు. ఖర్గే, రాహుల్, ప్రియాంకగాంధీ, కేసీ వేణుగోపాల్‌కు

వివరాలు 2లో

2లో

## డీ లిమిటేషన్‌పై

# ఉమ్మడి పోరు

- కలిసికట్టుగా ముందుకు సాగాలని నిర్ణయం
- అఖిలపక్ష భేటీలో ప్రభుత్వం వెల్లడి
- సమావేశానికి బిజెపి, బిఆర్ఎస్ దూరం



## ప్రతిపక్షాలను మాట్లాడనివ్వడం

# లేదు : అక్బరుద్దీన్ ఓవైసీ

**తొలి అక్షరం/హైదరాబాద్, మార్చి 17:** ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సభ నిర్వహణపై ఓవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా.. అధికార పక్షానికే ఎక్కువ సమయం కేటాయించడాన్ని ఓవైసీ తప్పుబట్టారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. సభలో మాట్లాడుదామంటే మైక్ ఇవ్వరు.. అధికార పక్షం ఇలా చేయడం మంచిది కాదు. శాసనసభను నడపడంలో ఈ ప్రభుత్వం

వివరాలు 2లో

## నాలుగు రోజుల్లో పెరగనున్న

# ఎండల తీవ్రత



**తొలి అక్షరం/హైదరాబాద్, మార్చి 17:** రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. చాలాప్రాంతాల్లో 40డిగ్రీల పైబడి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరో 4 రోజులు పాటు ఎండల తీవ్రత ఇదే రకంగా కొనసాగనుంది. ముఖ్యంగా మంగళవారాల్లో కొమరం భీం, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అయితే, 21 నుంచి 24 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఓ మాదిరి వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. ఇక, హైదరాబాద్‌లో వచ్చే మూడు రోజుల్లో 38-40 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యే

వివరాలు 2లో

# తెలంగాణ ప్రతినిధుల లేఖలకు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేయడం.. టీటీడీ కూడా సిఫార్సు లేఖలకు అనుమతిస్తామని చెప్పినా.. అది కార్యరూపం దాల్చకపోవడంతో.. టీటీడీ అధికారులపై విమర్శలు పెరిగాయి.. ఈ నేపథ్యంలో.. తెలంగాణ ప్రజాప్రతినిధులకు శుభవార్త చెప్పింది టీటీడీ.. మార్చి 24వ తేదీ నుంచి తెలంగాణ ప్రజా ప్రతినిధులు సిఫార్సు లేఖలు స్వీకరించబోతోంది అయితే, తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై సోమవారం, మంగళవారాల్లో బ్రేక్ దర్శనాలు కల్పించనున్నారు. ఇక, బుధవారం ,గురువారం రోజుల్లో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను జారీ చేయనున్నట్టు తిరుమల తిరుపతి దేవస్థానం స్పష్టం చేసింది.

# ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో పాల్గొన్నారు. న్యూజి లాండ్ ప్రధాన లక్సన్ మాట్లాడుతూ, భారతదేశంతో పటిష్ట సంబంధాలకు తాము కట్టు–బడి ఉన్నామని అన్నారు. ఇరుదేశాల మధ్య వారధిగా న్యూజి లాండ్‌లోని ఎన్‌ఆర్‌ఐలు నిలుస్తున్నారని ప్రశం సించారు. న్యూఢిల్లీకి తనను ఆహ్వానించిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. కాగా, లక్సన్ పర్యటన సందర్భంగా రక్షణ రంగంలో రెండు దేశాల మధ్య సహకరాన్ని కొనసాగించే ఒక ఒప్పందంపై ఇరుదేశాలు సంతకాలు చేశాయి.

# నరేంద్ర మోడీకి లేఖ రాసిన సీఎం రేవంత్...



**తొలి అక్షరం/హైదరాబాద్, మార్చి 17:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అపాయింట్‌మెంట్ కోరుతూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లేఖ రాశారు. వెనుకబడిన తరగతులకు విద్య, ఉద్యోగ రంగాలతో పాటు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు సంబంధించి శాసనసభ రెండు వేర్వేరు బిల్లులను ఆమోదించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ప్రధానమంత్రి అపాయింట్‌మెంట్ కోరారు. తెలంగాణ శాసనసభలో ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఏఐఎంఐఎం, సీపీఐ నాయకుల బృందంతో కలిసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ మద్దతు కోసం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రధానమంత్రి కలుద్దామని ఈ రెండు బిల్లులపై శాసనసభలో చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి చేసిన ప్రతిపాదనపై అన్ని ప్రతిపక్షాలు అంగీకరించాయి. ఈ నేపథ్యంలో ఆ రెండు బిల్లులపై కేంద్ర ప్రభుత్వం మద్దతు కోరేందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి లేఖలో పేర్కొన్నారు.

# ప్రతిపక్షాలను మాట్లాడనివ్వడం లేదు : అక్బరుద్దీన్ ఓవైసీ

(మొదటి పేజీ తరువాయి)

పూర్తిగా విఫలమైంది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదు. ప్రశ్నలు కూడా మార్చుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం. ఇది గాంధీ భవన్ కాదు.. అసెంబ్లీ అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. అసెంబ్లీని అసెంబ్లీలా నడపండిగాంధీభవన్‌లాకాదు అని ఎమ్మెల్యే ఓవైసీ సూచించారు.

# నాలుగు రోజుల్లో పెరగనున్న ఎండల తీవ్రత

(మొదటి పేజీ తరువాయి)

అవకాశముందని తెలిపింది. కాగా, ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ మండలంలో ఆదివారం రాష్ట్రంలోనే అత్యధికంగా 42.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అదే జిల్లా కెరమరిలో 42.3, బెజ్జూరులో 42.1, రెబ్బెనలో 41.9, కౌటాలలో 41.8, తిర్యాణి, పెంచికలపేటలో 41.6, సిర్పూర్(టి), వాంకిడి మండలాల్లో 41.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సిరిసిల్ల, జగిత్యాల, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లోనూ 40 డిగ్రీలపైన ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.



# రూ.6 వేల కోట్లతో 'రాజీవ్ యువ వికాసం'

(మొదటి పేజీ తరువాయి)

ఈ పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, పథకం ప్రధాన ఉద్దేశాలను విడమరిచి చెప్పారు. నైపుణ్యం ఉండీ ఉద్యోగం లభించని యువతకు ఈ పథకం కింద ప్రాధాన్యత కల్పించాలన్నారు. పారదర్శకంగా ఉండాలి, అర్హులు, నిజమైన నిరుద్యోగులకు మాత్రమే ప్రయోజనం చేకూరాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ఉద్దేశించిన ఈ పథకం ముందు ముందు మరింత పటిష్ఠంగా అమలు చేస్తాం. అర్హులైన యువతీ యువకులను ఎంపిక చేయడానికి ప్రజా ప్రతినిధులు మండలాల వారిగా సమావేశాలు నిర్వహించుకోవాలి. ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 4 నుంచి 5 వేల మందికి ఉపాధి కల్పించ వచ్చన్నారు. ఈ పథకం ద్వారా అర్హత ఉన్న వారికి 50 వేల నుంచి 4 లక్షల వరకు సహాయం అందించవచ్చు. ఇవ్వగలిగిన చోట ఉద్యోగాలు ఇస్తున్నాం. అవకాశాలున్న చోట ఉపాధి కల్పిస్తున్నాం. నైపుణ్యాన్ని నేర్పించాల్సిన చోట వృత్తి నైపుణ్య శిక్షణనిస్తున్నాం అన్నారు. రాష్ట్రంలో 57 వేలకుపైగా ఉద్యోగాలు ఇవ్వడంలో ఎక్కడా చిన్న పొరపాటు జరక్కుండా పారదర్శకంగా భర్తీ చేశాం. 22 వేల మంది టీచర్ల ప్రమోషన్లు, 30 వేల టీచర్ల బదిలీల్లో ఎక్కడా చిన్న ఆరోపణ రాకుండా చర్యలు తీసుకున్నాం. ప్రభుత్వ శాఖల్లో ఏళ్ల తరబడి జరగని బదిలీల ప్రక్రియను పూర్తి చేశాం అన్నారు. రాష్ట్రంలో సమస్యలను ఒకటొకటిగా పరిష్కరించుకుంటూ వస్తున్నాం. గతంలో నచ్చితే నజరానా నచ్చకపోతే జరిమానా విధానం ఉండేది. కానీ ప్రజా ప్రభుత్వం అలాంటి విధానానికి స్వస్తి పలికి స్పష్టమైన, విధానపరమైన నిర్ణయాలతో పరిపాలనను ప్రక్షాళన చేస్తూ ఒక పారదర్శకమైన పరిపాలన అందిస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు.

# తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశాల్లో సభ దృష్టికి వచ్చిందన్నారు. ఈ మేరకు తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాపరెడ్డి పేరును పెడుతున్నట్లు చెప్పారు. పేరు మార్చినంత మాత్రాన పొట్టి శ్రీరాములు త్యాగాలను తక్కువగా చూడటం లేదన్నారు. ఆయన ప్రాణత్యాగాలను మనం స్మరించుకోవాలన్నారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ ఏపీలో కొనసాగుతోందన్నారు. తెలంగాణ వచ్చాక అనేక వర్సిటీలకు పేర్లు మార్చుకున్నామని చెప్పారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తులను స్మరించుకోవడం ఎంతో అవసరమన్నారు. తెలంగాణ వచ్చాక ఆర్టీసీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేర్లు మార్చుకున్నామని చెప్పారు. కొన్ని వర్సిటీలకు ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, పీవీ నరసింహారావు పేర్లు పెట్టుకున్నామని తెలిపారు. అదే ఒరవడిలో తెలుగు వర్సిటీ పేరును మారుస్తున్నామన్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయం ఒక వ్యక్తి కోసమో.. ఒక కులం కోసమో కాదన్నారు. సురవరం ప్రతాప్‌రెడ్డి తెలంగాణకు గొప్ప సేవ చేశారని గుర్తు చేశారు. నిజాంకు వ్యతిరేకంగా సురవరం ప్రతాప్‌రెడ్డి పోరాడారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలు కలుషితమయ్యాయో నాయకుల ఆలోచనలు కలుషితమయ్యాయో తెలియడం లేదన్నారు. పొట్టి శ్రీరాములు చేసిన కృషిని ఎవరూ తక్కువగా చూడటంలేదని.. వారి ప్రాణత్యాగాన్ని గుర్తించి అందరూ స్మరించుకోవాలన్నారు. పరిపాలనలో భాగంగా కొన్ని పాలనా పరమైన నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన వారిని స్మరించుకుని వారి పేర్లు పెట్టుకున్నామని చెప్పారు. రాష్ట్ర పునర్విభజన తరువాత గత పదేళ్లుగా ఈ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. కొన్ని వర్గాలకు కొందరు అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర పదవుల్లో ఉన్నవారు కూడా ఇలా చేయడం సమంజసం కాదన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టుకున్నామని.. ఇది ఎన్టీఆర్‌ను అగౌరవపరిచినట్టు కాదు అని తెలిపారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ యూనివర్సిటీకి ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టుకున్నామని చెప్పారు. వైఎస్ పేరుతో ఉన్న హార్టికల్చర్ యూనివర్సిటీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నామన్నారు. వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరును పెట్టుకున్నామన్నారు. ఇందులో భాగంగానే పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టుకున్నామని చెప్పారు. ఏపీలో ఆ పాత పేర్లతో కొనసాగుతున్న యూనివర్సిటీలకు తెలంగాణలో పేర్లు మార్చుకున్నామన్నారు. ఒకే పేరుతో రెండు యూనివర్సిటీలు ఉంటే పరిపాలనలో గందరగోళం ఉంటుందన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీలకు, సంస్థలకు తెలంగాణ పేర్లు పెట్టుకుంటున్నామని వెల్లడించారు. అంతే కానీ వ్యక్తులను అగౌరవపరిచేందుకు కాదని క్లారిటీ ఇచ్చారు. విశాల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు బాధ్యతాయుత పదవుల్లో ఉన్నవారు కులాన్ని ఆపాదిస్తున్నారని మండిపడ్డారు. కుల, మత ప్రాతిపదికన విభజించి రాజకీయ ప్రయోజనాలు పొందాలనుకుంటే అది తప్పని అన్నారు. గుజరాత్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరుతో ఉన్న స్టేడియం పేరు తొలగించి ప్రధాని మోదీ పేరు పెట్టారన్నారు. తాము అలాంటి తప్పిదాలు చేయలేదని.. చేయమని స్పష్టం చేశారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టుకుందామన్నారు. చిత్తశుద్ధి ఉంటే కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్రం నుంచి అనుమతులు తీసుకురావాలని అన్నారు. బల్కంపేట నేచర్ క్యూర్ హాస్పిటల్‌కు రోశయ్య పేరు పెట్టుకుందామన్నారు. రోశయ్య సేవలను కీర్తించుకునేలా అక్కడ వారి విగ్రహాన్ని ఆవిష్కరించుకుందామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# బీసీ బిల్లు దేశానికే రోల్ మోడల్

**● అసెంబ్లీలో చర్చలో మంత్రి పొన్నం**



**తొలి అక్షరం/హైదరాబాద్, మార్చి 17:** బీసీ బిల్లు దేశానికే రోల్ మోడల్ అవుతుందన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. బీసీ బిల్లుపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా మాట్లాడిన ఆయన.. బ్యాక్ వర్డ్ క్లాస్ అంటే సమాజానికి బ్యాక్ బోన్ అని అన్నారు. బీసీ బిల్లును పక్కాగా రూపొందించామన్నారు పొన్నం. బీసీ బిల్లుపై 15 మంది మాట్లాడారు.. బీసీ బిల్లుపై సమగ్రంగా చర్చ జరిగిందన్నారు. బీసీ బిల్లుకు మతమపరమైన రంగు పూయొద్దన్నారు పొన్నం. బీసీ బిల్లుకు న్యాయపరమైన చిక్కులు రాకపోవచ్చన్నారు పొన్నం.బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ అంశాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రవేశపెట్టిన బిల్లును అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. బడుగులకు అండగా నిలబడ్డ ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. బడుగుల కోసం పార్టీలకు అతీతంగా ఒక్కటవడం అభినందనీయమని అన్నారు. 2017లో గత ప్రభుత్వం బీసీలకు 37శాతం రిజర్వేసన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిందని చెప్పారు. ఆ బిల్లును గవర్నర్ కాన్సెంట్ కోసం పంపిందని, గవర్నర్ రాష్ట్ర పతికి పంపారని తెలిపారు. దానిని ఉపసంహరించుకుంటూ.. కొత్త బిల్లును పంపుతున్నట్టు– సీఎం చెప్పారు. 50??? రిజర్వేషన్లు మించొద్దనే నిబంధన ఉందని, దానిపై పార్లమెంటు–లో రాజ్యాంగ సవరణ అవసరమని సీఎం అన్నారు. ఇందుకోసం మనందరం పార్టీలకు అతీతంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలుద్దామని సీఎం చెప్పారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ ప్రధాన మంత్రి అపాయింట్ మెంట్ ఇప్పించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. అదే విధంగా పార్లమెంటు–లో ఎలాంటి ఇబ్బంది రాకుండా ఉండేందుకు ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కూడా కలుద్దామని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ కోసం పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రయత్నించాలని కోరారు.

# డీకే అరుణ ఇంట్లో చోరీపై దర్యాప్తు జరుగుతుంది

**● సీసీ కెమెరాల ఫుటేజీ సాయంతో గుర్తించే ప్రయత్నాలు : డీసీపీ విజయ్ కుమార్**

**తొలి అక్షరం/హైదరాబాద్, మార్చి 17:** బీజేపీ ఎంపీ డీకే అరుణ ఇంట్లో చోరీ కేసు వ్యవహారానికి సంబంధించి వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ కీలక వివరాలు వెల్లడించారు. ఆదివారం తెల్లవారుజామున ఎంపీ డీకే అరుణ ఇంట్లోకి అగంతకుడు ప్రవేశించాడని.. ఈ కేసులో సైంటిఫిక్ ఎవిడెన్స్ ఉపయోగించి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు డీసీపీ తెలిపారు. సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా నిందితుడిని గుర్తించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అయితే, ఇంట్లోకి చొరబడ్డ దొంగ.. ఎలాంటి వస్తువులు దొంగిలించలేదని డీసీపీ తెలిపారు. అసలు అగంతకుడు ఎందుకు వచ్చాడు అనే విషయంపై విచారణ చేస్తున్నామన్నారు. డీకే అరుణ ఇంటి వద్ద, పరిసర ప్రాంతాల్లో పోలీస్ గస్తీ పెంచుతామన్నారు. విచారణకు అవసరమైన వివరాలను డీకే అరుణ ఇచ్చారని డీసీపీ తెలిపారు. దర్యాప్తు కొనసాగుతోందని.. త్వరలోనే నిందితుడిని పట్టుకుంటామని డీసీపీ విజయ్ కుమార్ చెప్పారు. అగంతకుడు ఇంట్లోకి చొరబడటంపై డీకే అరుణ పోలీసులకు కంప్లైంట్ ఇచ్చారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం నాడు డీకే అరుణ నివాసానికి జూబ్లీహిల్స్ పోలీసులు వచ్చారు. ఆమె ఇంటిని పరిశీలించారు. ఇంటి పరిసరాల్లో ఉన్న సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. అదేవిధంగా ఇంట్లో పని చేసే వర్కర్స్ స్టేట్‌మెంట్ నమోదు చేశారు. ఇక చోరీ వ్యవహారంపై డీకే అరుణ స్పందించారు. జరిగిన మ్యాటర్ అంతా చెప్పేశారు. తమ ఇంట్లోకి ఓ అగంతకుడు ప్రవేశించి అలజడి సృష్టించాడని డీకే అరుణ చెప్పారు. వచ్చిన వ్యక్తి ఇంట్లో ఒక్క వస్తువు కూడా తీసుకుపోలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు కాల్ చేసి మాట్లాడారని ఎంపీ చెప్పారు. తాను 30 ఏళ్లుగా జూబ్లీహిల్స్‌లోనే నివాసం ఉంటున్నానని.. కానీ, ఎప్పుడూ ఇలా జరుగలేదన్నారు. తమకు భద్రత కల్పించాలని సీఎంను కోరినట్లు డీకే అరుణ తెలిపారు. అగంతకుడు రోడ్ నెంబర్ 45లో నుండి తమ ఇంటి వెనుక వైపు నుండి ఎంటర్ అయినట్లు ఎంపీ తెలిపారు. ఉదయం 3.28 గంటలకు ఇంట్లోకి ప్రవేశించి ఇల్లు మొత్తం తిరినినట్లు ఆమె చెప్పారు. కొన్ని కెమెరాలు ఆఫ్ చేసి, గంటన్నర పైగా ఇల్లు మొత్తం తిరిగాడని తెలిపారు. సీసీపుటేజీ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని.. ఇంట్లోకి అగంతకుడు వచ్చిన సమయంలో తమ మనమరాలు ఇంట్లోనే ఉందన్నారు. అగంతుకుడుని చూసి గట్టిగా అరిచి ఉంటే, అమ్మాయిపైన ఏదైనా

# తెలంగాణలో పిచ్చిడి చేతిలో రాయిలా పాలన

(మొదటి పేజీ తరువాయి)

డబ్బులు పంపే పనిలో రేవంత్ బిజీ అంటూ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ, కాంగ్రెస్ నేతల రహస్య సమావేశాలపై రాజాసింగ్ చేసిన కామెంట్స్‌ను ఎందుకు ఖండించటం లేదని ప్రశ్నించారు. రాజాసింగ్‌ను సస్పెండ్ చేసే దమ్ము బీజేపీకి ఉందా అని అడిగారు. సోషల్ మీడియా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యవస్థ అని.. అమెరికాలో ఉన్నవాడు కామెంట్ పెడితే.. ఎలా శిక్షిస్తారు? రేవంత్ చెప్పాలన్నారు. సాగర్ సొసైటీలో ఎంత సమయం గడిపేవాడో కూడా తెలుసన్నారు. ఇప్పటికీ సెల్ఫ్ డ్రైవింగ్ చేసుకుంటూ.. ఉదయ 5 గంటలకు మైహెూం బూజాకు రేవంత్ రెడ్డి వెళ్తున్నారన్నారు. బీజేపీ నేతల బాగోతాలు కూడా తన దగ్గర ఉన్నాయన్నారు. పదేళ్ళు అధికారంలోకి ఉన్న తమకు ఎవరు ఎంటో అన్నీ తెలుసన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో ఆందోళన అవుతుంటే.. రాహుల్ గాంధీ ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు.ఫార్ములా ఈరేసింగ్ కేసును రేవంత్ వదిలిపెట్టినా తాను వదిలిపెట్టేది లేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక.. ఈ రేసింగ్ ఏకపక్ష రద్దుపై విచారణ జరుపుతామన్నారు. ఒలంపిక్స్ నిర్వహణపై ఎంత ఖర్చు అవుతందో రేవంత్‌కు తెలుసా అని అన్నారు. రాష్ట్రాన్ని క్యాన్సర్ రోగితో పోల్చిన సన్నాసికి ఒలంపిక్స్ కావాలా అంటూ మండిపడ్డారు. ఎంఐఎం విషయంలో తాము కూడా తప్పు చేశామన్నారు. ఎంఐఎంకు ఉన్న సంఖ్యా బలమెంత? అక్బరుద్దీన్‌కు ఇస్తోన్న సమయం ఎంత అని ప్రశ్నించారు. అక్బర్ స్పీచ్‌ను పది నిమిషాల్లో క్లోజ్ చేయాలన్నారు. మళ్ళీ అధికారంలోకి వచ్చి... ఈసారి తామేంటో ఎంఐఎంకు చూపిస్తామని హెచ్చరించారు. పదేళ్ళు అధికారంలో ఉండగా.. అక్బరుద్దీన్ తీరును గమనించినట్లు తెలిపారు. అలగటం.. ఏదొక పని చేపించుకోవటం ఆయన నైజమన్నారు. వాళ్ళ పని అయిపోయిందని కాంగ్రెస్ సీనియర్ నేతలే చెప్తున్నారన్నారు. ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ అని.. మంత్రులే చెప్తున్నారన్నారు. అందాల పోటీలు పెట్టి.. ఏం సాధించాలనుకుంటున్నారో రేవంత్ చెప్పాలన్నారు. రైతులకు ఇవ్వటానికి లేని డబ్బులు.. అందాల పోటీలకు ఎక్కడవి అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేసింగ్ నిర్వహిస్తే ఎలా తప్పు అంటూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# డీ లిమిటేషన్‌పై ఉమ్మడి పోరు

**● కలసికట్టుగా ముందుకు సాగాలని నిర్ణయం ● అఖిలపక్ష భేటీలో ప్రభుత్వం వెల్లడి ● సమావేశానికి బిజెపి, బిఆర్ఎస్ దూరం**

**తొలి అక్షరం/హైదరాబాద్, మార్చి 17:** డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా కేంద్రంపై పోరుకు దక్షిణాది రాష్ట్రాలు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే తమిళనాడు కేంద్రంలోని మోడీ సర్కార్‌పై యుద్ధం ప్రకటించింది. డీలిమిటేషన్ విషయంలో తమిళనాడు బాటలోనే తెలంగాణ వెళ్తోంది. ఈ క్రమంలోనే నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రంలోని అన్ని పార్టీలను ఏకంగా చేసేందుకు కాంగ్రెస్ పావులు కదుపుతోంది. ఈ మేరకు కాంగ్రెస్ సోమవారం అఖిల పక్ష సమావేశం నిర్వహించింది.డిప్యూటీ– సీఎం భట్టి, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాల్‌లో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్, బీజేపీ దూరంగా ఉన్నాయి. ఈ రెండు పార్టీ తరుఫున ఎవరూ సమావేశానికి హాజరు కాలేదు. సీపీఐ, సీపీఎం, ఎంఐఎం ప్రతినిధులు ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సంధ్భరంగా డీలిమిటేషన్‌పై చర్చించారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణా భారత్‌కు జరిగే అన్యాయం.. ఈ విషయంలో కేంద్రంపై ఏ విధంగా ఒత్తిడి తీసుకురావాలనే అంశాలపై ప్రధానంగా చర్చ చేసినట్లు తెలిసింది. ఈ సమావేశం అనంతరం జానారెడ్డి మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీలిమిటెషన్‌పై ఉన్న ఆందోళనను అన్ని పార్టీలతో చర్చించి అభిప్రాయాలు తెలుసుకున్నామని అన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీకి డిలిమిటేషన్ పై చిత్తశుద్ధి లేదని మీడియాతో జరిగిన చిట్ చాట్ లో బీఆర్ఎస్ నేతలు మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ మాట్లాడుతూ.. అన్నారు. ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ వైఖరి ఎంటో చెప్పలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి కేంద్రంలో అధికారం లేదు.. అధికారంలో ఉన్న బీజేపీకి మేము డీ లిమిటేషన్ పై చెప్పాల్సింది గట్టిగా చెప్తాం.. ఇవాల్టి అఖిలపక్ష సమావేశం ఎందుకు పెట్టారో స్పష్టత లేదని వారు పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న వివక్ష, అన్యాయంపై మేము ఎప్పటి నుంచో పోరాటం చేస్తున్నామని హరీష్ రావు, కేటీఆర్ తెలిపారు. ఇక, దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కంటే ముందే మేము గొంతు ఎత్తామని కేటీ–ఆర్, హరీష్ రావు చెప్పుకొచ్చారు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన పాలసీపై కేంద్రానికి మేము చెప్తామని తెలిపారు. అలాగే, ఈ నెల 22వ తేదీన తమిళనాడులో జరిగే దక్షిణాది రాష్ట్రాల జేఏసీ సమావేశంకు మా ప్రతినిధుల బృందం హాజరవుతుందని వెల్లడించారు.

# పంటలను పరిశీలించిన అధికారులు

- చివరి దశలో ఉన్న పంటలకు నీరు అందేలా చర్యలు



**తొలి అక్షరం/దంతాలపల్లి మార్చి 17:** దంతాలపల్లి మండలంలో సోమవారం రోజు దొనకొండ గ్రామ శివారులో గల పంటలను పరిశీలించి చివరి దశలో ఉన్న పంటలకు నీరు అందేలా చర్యలు తీసుకోవడం జరిగినదని అధికారులు తెలియచేసారు.అదే విధంగా నీటి ఎద్దటి ఉన్న పొలాల్లో 1% యూరియా, 5mg పోటషియం నైట్రేట్ ఫోలియర్ స్ప్రే చేసుకుని ప్రత్యామ్నయ తడి మరియు ఎండబెట్టే పద్ధతి ని అవలభించి పంటను కాపాడుకోవలసిందిగా వ్యవసాయ అధికారి సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్ రావ్,ఏ ఓ వాహిని,ఇరిగేషన్ అధికారి రాజకుమార్, ఆర్ ఐ నజుముద్దీన్, సర్వేయర్ శ్రీ నిత్య,తదితరులు ఉన్నారు.

# నూతన జంటను ఆశీర్వదించిన మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు



**తొలి అక్షరం/మరిపెడ మార్చ్ 17:** మహబూబాబాద్ జిల్లా, నర్సింహులపేట మండలం, ముడావత్ తండ గ్రామానికి చెందిన, ముడావత్ కిషన్ బుల్లి (లేటు) గార్ల కూమార్తె అనిత రాజేష్ వివాహం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో, రామవిలాస్ బజార్ శ్రీ కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో చేయడం జరిగింది ఈ ఫంక్షన్ కి మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వారి వెంట బిక్కు, అర్జున్, శంకర్, వినోద్, సురేష్, అఖిల్, విక్రమ్, కౌన్సిలర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# నూతన శివాలయ గుడి నిర్మాణానికి శంకుస్థాపన



**తొలి అక్షరం/మరిపెడ మార్చి 17:** మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామంలో గ్రామస్తుల నిర్ణయం మేరకు సోమవారం రోజు న నూతన శివాలయం శంకుస్థాపన నిర్వహించడం జరిగింది ఉదయం:09:09 నిమిషాలకు గ్రామస్తుల సమక్షంలో అత్యంత అంగరంగ వైభవంగా కోరిన కోర్కెలు తీర్చే శివపార్వతులను బురహాన్ పురం గ్రామంలో ప్రజలకు శుభ పరిణామాలు జరగాలని గ్రామంలో విద్యలకు విద్య వ్యాపారస్తులకు వ్యాపారం రైతులకు పంటలు వివిధ వృత్తుల్లో ఉన్నటువంటి గ్రామ ప్రజలకు శుభ పరిణామాలు జరగాలని సుఖశాంతులతో ఉండాలని గ్రామ ప్రజలు మాట్లాడుతూ అన్నారు కార్యక్రమంలో బురహాన్ పురం గ్రామ ప్రజలు వివిధ గ్రామాల నుండి అతిథులకు గ్రామస్తులు శాలువాతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# అనారోగ్య బాధితులకు మంత్రి భరోసా

**తొలి అక్షరం/మంథని:** మంథని నియోజకవర్గం మహా ముత్తారం మండలంలోని వజినిపల్లి గ్రామానికి చెందిన మొగిలి ప్రవీణ్ కి అనారోగ్య కారణ రీత్యా వైద్య చికిత్సకు సంబంధించి 2,00,000ఎల్ వోసి నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి తెలుపగా వెంటనే సీఎం ఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వారికి 2 లక్షలు మంజూరు చేయించిన మంత్రి ఆస్పత్రి సహాయకులు వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది.రెండు లక్షల రూ.లు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు..

# ఇష్టపడి చదవండి.. విజయం మీవెంటే...

- మండల విద్యాశాఖ అధికారి రాందాస్..
- ఆదర్శపాఠశాలలో ఘనంగావార్షికోత్సవం వేడుకలు..








**తొలి అక్షరం/నెల్లికుదురు మార్చి17 :** విద్యార్థులు పరీక్షల సమయంలో ఇష్టపడి చదివితే విజయం మీ వెంటే ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి రామ్ దాస్ విద్యార్థులకు సూచించా రు.సోమవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రధానోపా ధ్యాయులు ఉపేందర్ ఆధ్వర్యంలో వార్షిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించా రు.అనంతరంజరిగిన సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి రాందాస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులుశ్రద్ధగా చదివిగురువుల నుండి విజ్ఞానాన్ని సంపాదించా లనిఅన్నారు.విద్యార్థులు పాఠశాలలో జరిగే ప్రతి పోటీలో ఉత్సాహంగా పాల్గొనాలనిఅన్నారు. రానున్న పదవ తరగతి పరీక్షలలోవిద్యార్థులుమెరుగైన ఫలితాలనుసాదించాడానికిశ్రద్ధ ఏకాగ్రత అవసరమన్నారు.పరీక్షలో ప్రతిభను కనబరిచి అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సంపాదించితల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు కీర్తి ప్రతిష్టలు సంపాదించాలని కోరారు.**పదికి పది, జిపిఎ సాధించాలి: ఎస్సై చిర్ర రమేష్ బాబు..** పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు 10 కి10 జిపిఏ సాధించాలని స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో జరిగిన వార్షికోత్సవ సమావేశంలో విశిష్ట అతిథిగా పాల్గొని ఎస్ఐ మాట్లాడుతూ, పరీక్షల సమయంలో విద్యార్థులు మానసికంగా, ఆరోగ్యం పై గా శ్రద్ధ వహించాలని, ఎలాంటి ఒత్తిడిలకు గురికాకుండా శ్రద్ధగా చదివి పాఠశాలనుజిల్లాలో ప్రథమస్థానంలో నిల్పాలన్నారు. విద్యార్థులకు ఎటువంటి హాని కలగకుండా రక్షణ కల్పించడంలో పోలీసు రక్షణ వ్యవస్థ ఎల్లవేళలా కవచంల ఉంటుందన్నారు విద్యార్థులు కేవలం విద్యను అభ్యసించడం పై దృష్టి కేంద్రీకరించాలన్నారు. పి నవీన్ కుమార్,ఎల్ యుగంధర్,పి యుగంధర్,సతీష్,లక్ష్మణ్ సింగ్, షహనాజ్, చందు,యాకాంబ్రం, కరుణశ్రీ, కుటుంబరావు,నాగ మోహన్, దేవేందర్, నూరుద్దీన్,సక్రం, రామనరసయ్య, కవిత,కొమురయ్య, సునీత, రాజ్యలక్ష్మి,అటెండర్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ "సింగా రందీక్షిత్"





**తొలి అక్షరం/నెల్లికుదురు,మార్చి 17:** 2024-25 విద్యా సంవత్సరంలోవిద్యార్థులకు ఆదర్శంగా నిలిచిన సింగరం దీక్షిత్ ను పలువురు అభినందించారు. సోమవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల వార్షికోత్సవ వేడుక సందర్భంగా జరిగిన సమావేశంలో దీక్షిత్ నుమండల విద్యాశాఖ అధికారి రాందాస్, స్థానిక ఎస్సై రమేష్ బాబు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ అభినందించారు.పాఠశాలలో జరిగే ప్రతి పోటీలోగెలుపు ఓటమి లతో సంబంధం లేకుండ పోటీలో పాల్గొనే ఏకైక విద్యార్థి సింగారం దీక్షిత్ అని పాఠశాల సాంఘికశాస్త్ర .పాఠశాలలో జరిగిన వార్షిక దినోత్సవ వేడుకలు భాగంగాఅత్యధిక బహుమతులుకైవసం చేసుకున్న ఏకైక విద్యార్థిగా ఎనిమిదవ తరగతి(బి) చదువుతున్నసింగరం దీక్షిత్ విద్యార్థులందరికీ ఆదర్శంగా నిలిచాడు ఎనిమిదవ తరగతి ఉపాధ్యాయురాలు అంజుమ్ సుల్తానా మాట్లాడుతూఎనిమిదో తరగతి సంవత్సరంలో మొత్తంగాఫస్ట్ ర్యాంక్ వచ్చినందుకుగాను,హాజరు శాతంలో మొదటి స్థానంలో నిలిచినందుకు,ఆంగ్ల భాషా దినోత్సవం లో క్విజ్ పోటీలో మొదటి స్థానం,వార్డ్ సెర్చ్ లో,స్టోరీ టెల్లింగ్ లో,స్పెల్ బి లో కేంద్ర ప్రభుత్వం అందించేవిద్యార్థిస్కాలర్షిప్ లో విజేతగా నిలిచిపాఠశాలలోని ప్రతి విద్యార్థికి ఆదర్శంగా నిలిచాడని అన్నారు.పాఠశాలలోనే కాకుండా పాఠశాల తరఫున జిల్లా స్థాయి వరకు ఎలోక్యుషన్,ఒలంపియాడ్ పోటీలలోపాల్గొన్నారు. అనిపాఠశాల ఉపాధ్యాయు లందరూ విజేతగా నిలిచిన దీక్షిత్ ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పి నవీన్ కుమార్,ఎల్ యుగంధర్,పి యుగంధర్,సతీష్,లక్ష్మణ్ సింగ్,షహనాజ్, చందు, యాకాంబ్రం, కరుణశ్రీ, కుటుంబరావు,నాగ మోహన్,దేవేందర్, నూరుద్దీన్,సక్రం, రామనరసయ్య,కవిత, కొమురయ్య,సునీత,రాజ్యలక్ష్మి,అటెండర్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బూర్గులలో మేకల మందపై కుక్కల దాడి

- సంఘటన స్థలాన్ని పరిశీలించిన బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్
- బాధితుడు కొమ్ముగారి రామకృష్ణకి ఆర్థిక సహాయం అందజేత





**తొలి అక్షరం/ఫరూఖ్ నగర్, మార్చ్17:** షాద్ నగర్ నియోజకవర్గం ఫరూఖ్ నగర్ మండలం బూర్గుల గ్రామానికి చెందిన కొమ్ముగారి రామకృష్ణ కు చెందిన మేకలను ఈరోజు కుక్కలు దాడి చేసి చంపి వేయడం జరిగింది. ఈ దాడిలో 11 మేకలు చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్ గారు సంఘటన స్థలాన్ని సందర్శించి బాధితుడికి ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట స్థానిక నాయకులు హరి గౌడ్, పోచయ్య, సంతోష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రఘునాథ్ యాదవ్, పల్లె శ్రీనివాస్ రెడ్డి, నరసింహా, ఆనంద్, కిరణ్ కుమార్ గౌడ్, సురేందర్ రెడ్డి, గులాబ్ శ్రీను తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రజా సంక్షేమ పరిపాలన కొనసాగిస్తుంది

- రంగారెడ్డి జిల్లా మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా కృష్ణ నాయక్
- రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మార్చి17:** కాంగ్రెస్ ప్రజా సంక్షేమ పరిపాలన కొనసాగిస్తుందని రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు.సోమవారం మహేశ్వరం మార్కెట్ యార్డు ప్రాంగణంలో మాజీ ఎమ్మెల్యే కిచ్చాన్న,లక్ష్మారెడ్డి అధ్యక్షతన మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,రాష్ట్ర టీయుఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్,జిలా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి,జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తీగల అనిత రెడ్డి లు హాజరైయ్యారు.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ కృష్ణ నాయక్,వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంత్రి మాట్లాడుతూ....మహేశ్వరం మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం సభ్యులకు అభినందనలు తెలిపారు.అదేవిధంగా వ్యవసాయ దారులకి అండగా ఉండాలని సూచించారు.బిఆర్ఎస్ పార్టీ కేవలం మాటలకే పరిమితం అయిందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు దశలవారీగా నెరవేరుస్తూ ప్రజల విశ్వాసం పొందుతూ ముందుకు సాగుతుందని అన్నారు.పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని,నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# ఉపవాసం భగవంతుని అనుగ్రహం పొందేందుకు ఓ మార్గం



- రాష్ట్ర టీయూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మార్చి17:** చార్మినార్ నియోజకవర్గంలో కాంటెస్టడ్ ఎమ్మెల్యే ముజీబ్ ఉల్లా షరీఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,ఓబీసీ,మైనారిటీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ షబ్బీర్ అలీ,రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని,రాష్ట్ర టీయూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి లు పాల్గొన్నారు.ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ....ఇస్లాం మతం ప్రకారం రంజాన్ మాసంలో ఉపవాసం చేసే వారు భగవంతుని అనుగ్రహం పొందుతారని రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి అభిప్రాయపడ్డారు.ఇఫ్తార్ విందులో తోటి వారికి కూడా భోజనాన్ని అందించడం సంప్రదాయమని అన్నారు. సూర్యస్త సమయంలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం మంచినీళ్లు,ఖర్జూర పండును తిని ఉపవాస దీక్షను విరమించడం రంజాన్ మాసం ఒక్క సంప్రదాయమని పేర్కొన్నారు.తెలంగాణ ప్రాంత ప్రజలు భిన్నత్వంలో ఏకత్వంలా,మతాలకతీతంగా పర్వదినాలను జరుపుకోవడం ఇక్కడి సంస్కృతి అని కొనియాడారు.ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసేందుకు ముజీబ్ ఉల్లా షరీఫ్ ముందుకు రావడం సంతోషకరమని అన్నారు.ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి కమిషన్ మెంబర్ నాగేందర్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, పిసిసి స్పోక్స్ పర్సన్ నిజాముద్దీన్,హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అమన్ ఉల్లా షరీఫ్, పురాణపుల్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ అస్లాం షరీఫ్,నియోజకవర్గ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణకు సీఎం పరామర్శ..

- త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మార్చి 17 (తొలి అక్షరం) :** ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పరామర్శించారు. బంజారాహిల్స్‌లోని స్టార్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వంశీకృష్ణను ముఖ్యమంత్రి పరామర్శించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంశీకృష్ణ త్వరగా కోలుకోవాలని సీఎం ఆకాంక్షించారు.

## తై బజారు, గింజల మార్కెట్ వేలం పాట

**- మొత్తంగా ఆదాయం రూ.5.29 లక్షలు**





**తొలి అక్షరం/పాపన్నపేట మార్చి 17:** పాపన్నపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం తైబజారు,గింజల మార్కెట్ గూర్చి వేలం పాట నిర్వహించారు.తై బజారు రూ.5.06 లక్షలకు అప్సర్,గింజల మార్కెట్ రూ. 23 వేలకు కిషన్ రెడ్డి హక్కుని పొందారు.ఈకార్యక్రమంలో ప్రత్యేక అధికారి డిఎల్ పివో సురేష్ బాబు,ఇంచార్జ్ ఎంపీవో పరమేశ్వర్,గ్రామ పంచాయతీ కార్యదర్శి నాయిమ్,మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్ తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ విగ్రహాలకు కలర్లు వేయాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి

**తొలి అక్షరం/కోరుట్ల మార్చి 17:** ఏప్రిల్ 14వ తేదీన అంబేద్కర్ జ యంతి జరగనున్న సందర్భంగాపట్టణంలోని ఆ రు అంబేద్కర్ విగ్ర హాలకు కలర్లు వే యించాలని సోమవారం మున్సిపల్ క మిషనర్ టి మోహన్ కు కోరుట్ల నియో జకవర్గ ఎస్సీ ఎస్టీ జేఏసీ అధ్యక్షుడు బర్ల సాయన్న,ఉపాధ్యక్షులు బాల్క శంకర్రా వు,బడే లక్ష్మణ్ లు వినతి పత్రం అం దించారు.

## మెట్ పల్లి అయ్యప్ప దేవాలయం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**తొలి అక్షరం/కోరుట్ల మార్చి 17:** అయ్యప్ప ఆలయ వ్యవస్థాపక అధ్య క్షులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్ రావు ఆశీస్సులతోనూతన కార్యా నిర్వాహక అధ్యక్షులుగా గంగుల వివేక్, నూతన అధ్యక్షులుగా దోమ్మటి ప్రవీణ్ కుమార్,ఉపాధ్యక్షులుగా అంకం భరత్ కుమార్,కార్యదర్శిగా ఉజాగిరి శ్రీనివా స్ ,సహాయ కార్యదర్శిగా చిల మంతుల శివ,కోశాధికారిగా బండారిమారుతి, కార్యవర్గ సభ్యులు బుర్ర ప్రసాద్ గౌడ్, డాక్టర్ లక్ష్మ ణ్ ,వాల్కోట్ నరేష్, శివ,శ్రీ నివాస్,నత్తి నరసయ్య, చేపూరి రాము, దేవనపల్లి గణేష్ ,నారోజు కిరణ్,చెట్లపల్లి దేవేందర్ గౌడ్ ,మణిదీప్,పుల్ల చిన్నయ్య గౌడ్ ,బి.శరత్ రావు ప్రత్యేక ఆహ్వానితు లు మంత్రి అంజయ్య గురుస్వామి,కోట బుచ్చి గంగాధర్,కూన గోవర్ధన్,కామి రెడ్డి తిరుపతిరెడ్డి, మహాజన్ నర్సింలు ఏకగ్రీ వంగా ఎన్నికైనారు వీరిని మాజీఎమ్మెల్యే విద్యాసాగర్ రావుఅభినందించారు.త మను ఎన్నికకు స హకరించిన వ్యవస్థా పక అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే విద్యా సాగర్ రావు కి కృత జ్ఞతలు తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ ట్రాక్టర్ పట్టివేత

**తొలి అక్షరం/కోరుట్ల మార్చి 17:** ఎలాంటి అనుమతులు లేకుం డా అక్రమ ఇసుక రవాణా చేయు చున్న ఒక లారీ మరియు ఒక ట్రాక్టర్ ను మెట్ పల్లి పో లీసులు మరియు రెవెన్యూ సిబ్బంది క లిసి లారీని జగిత్యాల వైపు నుండి మెట్ పల్లి వచ్చుచుం డగా మెట్ పల్లి పాత బస్టాండ్ వద్ద ఒక ఇసుక ట్రాక్టర్ జగ్గసా గర్ నుండి వచ్చుచుండగా జగ్గా సాగర్ శివారు లో ట్రాక్టర్ను పోలీసులు రెవెన్యూ సిబ్బంది కలిసి పట్టు కొని తదుపరి చర్య నిమిత్తం మెట్ పల్లి పోలీస్ స్టేషన్ లో అప్పగించగా రెవెన్యూ ఆర్ ఐ ఫిర్యాదు మేరకు ఎస్సై కిరణ్ కు మార్ అక్రమంగా తరలిస్తున్న లారీ ఓనర్ డ్రైవరు మరియు ట్రాక్టర్ ఓనర్‌లపై కే సు నమోదు చేసి తదుపరి చర్య నిమి త్తం మండల రెవెన్యూ అధికారికి మరి యు లారీ ఓనర్ డ్రైవర్ను ట్రా క్టర్ ఓనర్ డ్రైవర్లను కోర్టుకు పంపినట్లు సీఐ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు



## నాపైన చేసిన తప్పుడు ఆరోపణలు సరైనవి కావు

- అసత్య ఆరోపణలు చేసిన వారిపై పరువు నష్టం దావా వేస్తా
- భూ అక్రమణ ఎక్కడ చేశానో నిరూపించాలి



**తొలి అక్షరం/మరిపెడ మార్చ్ 17:** మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో మాజీ సర్పంచి నూకల కిషన్ రెడ్డి పై ఆదివారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బయ్య సోమన్న అనే వ్యక్తి బింగి రమేష్ భూ అక్రమణా అంటూ అనుచిత వ్యాఖ్యలు చేసిన వారి ఇద్దరిపై కేసు నమోదు చేయాలని సోమవారం వారి ఇద్దరిపై కేసు పెట్టారు గుండెపుడి గ్రామంలో పాఠశాల, దేవాలయం, హరితహారం పార్కు, క్రీడా ప్రాంగణం, వారి యొక్క సొంత భూమిని డొనేషన్ చేశారు. ఎక్కడ కూడా భూ ఆక్రమణలు గ్రామ ప్రజలకు అండదండగా ఉంటూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా చేశారు. ఆదివారం ప్రెస్ మీట్ పెట్టి కొన్ని పత్రికలకు బయ్య సోమన్న మతిస్థిమితం పోయి మాట్లాడుతూ తప్పుడు ఆరోపణలు చేసిన అతనిపై కఠిన చర్యలు తీసుకుంటూ పరువు నష్టం కింద వారిపై కేసు పెడుతున్నామని ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై సహించేది లేదని పట్టా భూములను పట్టుకొని భూ అక్రమములు చేసిండంటూ తప్పుడు ఆరోపణలు చేసిన ఒక మెంటల్ వ్యక్తి బుద్ధి త్వరలోనే చెప్తామని అన్నారు. రెండు ఎకరాల నర రెండవ సర్వే నెంబర్లు ఉన్నది అది పట్టా భూమి మా అక్క గారికి ఇచ్చిన భూమి ఆ అద్దుల్లోకి పోయి వీడియో తీస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తూ తప్పుడు సమాచారం మీడియాకు ఇస్తూ ఇలాంటి వ్యక్తులకు తగిన బుద్ధి చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నూకల సుధీర్ రెడ్డి, పులుసు చిరంజీవి గుండగాని రమేష్, అశోక్ బోడపట్ల, శ్రీను బోడపట్ల, రేఖ నరేష్, లింగాల మహేందర్, గుండగాని మల్లయ్య, బర్మవత్ బిక్ష, పులుసు వేంకన్నా, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు నమోదు చేసుకోవాలి: బి రాజేష్ నర్సంపేట తాసిల్దార్



**తొలిఅక్షరం/మార్చి 17,( నర్సంపేట):** నర్సంపేట పట్టణంలోని లో ఆర్డీవో ఆఫీస్ లో ఆల్ పార్టీ రాజకీయ నాయకులతో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా,కాంగ్రెస్,బి.ఆర్.ఎస్,బిజెపి,టిడిపి ఇతర అన్ని పార్టీల రాజకీయ నాయకుల తొ నర్సంపేట తాసిల్దార్ రాజేష్ ఓటు నమోదు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలను చైతన్యం చేసి ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకునేలా ప్రతి పౌరుడు రాజకీయ పార్టీల నాయకుల తోపాటు అది అందరి బాధ్యత ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ప్రజలందరికీ సమాచారాన్ని ప్రతి ఒక్కరికి చేరవేయాలని ఏమైనా తప్పులు ఉంటే వాటిని సరి చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు

## వరి పంటలను పరిశీలించిన తహశీల్దార్ నాగరాజు, వ్యవసాయ అధికారి వినయ్



**తొలి అక్షరం/నర్సింహులపేట, మార్చి. 17:** మండలం లోని పెద్ద నాగారం రెవెన్యూ శివారులో శ్రీరాం సాగర్ కాలువ ప్రక్కన వున్న వరి పంటలను సోమవారం మండల తహశీల్దార్ నాగరాజు, మండల వ్యవసాయ అధికారి వినయ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఈ యాసంగి సీజన్లో సాగు చేసే వరి పంట చిరుపోట్ట దశలో, మొక్కజొన్న పంట హార్వెస్టింగ్ స్టేజిలో ఉన్నందున, రైతు సోదరులు మండలాలలో ఉన్నటువంటి అన్ని నీటి వనరులను ఉపయోగించుకొని, యాసంగి సీజన్లో వేసినటు వంటి వరి పంటను పండించు కోవాలని వారు సూచించారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ కాలువ నీరు వారం విడిచి వారం వస్తున్నందున రైతు సోదరులు ఎవరు కంగారు పడనవసరం లేదని చివరి ఆయకట్ట వరకూ నీరు అందించే ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదేవిధంగా మండల వ్యవసాయ అదికారి మాట్లాడుతూ మన నర్సింహులపేట మండలంలో యాసంగి 2024-25 సీజన్లో, 5634 ఎకరాలలో వరి సాగు, మొక్కజొన్న 336 ఎకరాలు మరియు ఇతర పంటలు 550 ఎకరాలు సాగు అయిందని తెలిపారు.ఇంకొక 20 రోజుల్లో వరి పంట కోతకు వస్తుంది కాబట్టి ప్రస్తుతము రబీ సీజన్లో ఉన్న నీటిని, కాలువల ద్వారా గాని, పైపుల ద్వారా గాని, కమతాల వారీగా మడి, మడికి నీటిని ఇచ్చు కొని, ఎక్కువ నీరు వృధా కాకుండా వరి పంటను కాపాడుకోవాలని వారు సూచించారు. ప్రస్తుతం ఉన్న నీటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, బావులలో మరియు బోర్ల ద్వారా,చెరువు కింద ఉన్నటువంటి, నీటిని పంటకు అవసరం మేరకు మాత్రమే వినియోగించి వరి పంటను కాపాడుకోవాలని వారు అన్నారు. ఎట్టి పరిస్థితులలో 10 గ్రాముల యూరియాను లీటర్ నీటికి కలిపి పిచికారి తీసుకోవాలని దీని వల్ల పంట బెట్ట పరిస్థితులు తట్టుకుంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బాబు, రైతులు గడ్డుల మధు, సోమలింగం తదితరులు పాల్గొన్నారు.



## పిఎం శ్రీ ద్వారా ఎంపికైన అమీనాబాద్ మోడల్ స్కూల్‌నీ సందర్శిం చిన బిజెపి నాయకులు డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి






**తొలిఅక్షరం/మార్చి,17( నర్సంపేట):** నర్సంపేట నియోజకవర్గంలోని చెన్నారావుపేట మండల కేంద్రంలో ని అమీనాబాద్ మోడల్ స్కూల్ నీ సందర్శించిన వరంగల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టితో విద్య ద్వారా వ్యక్తి నిర్మాణం తద్వారా జాతి నిర్మాణంజరిగి శక్తి వంతమైన భారత్ కోసం జాతి జీవనంలో నీతి,నిజాయితీ, అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం,విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలోనే నాణ్యమైన విద్య అందించడానికి,భవిష్యత్ తరాలు నైపుణ్య,కోసం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశ పెట్టింది అని తెలియజేశారు.ఈ పథకంలో ఎంపికైన పాఠశాలలకు ఐదు సంవత్సరాల కాలంలో ఒక కోటి రూపాయల మౌలిక వసతుల కోసం విద్యార్థుల మేధో సంపత్తి, పెంపొందించడం కోసం కోటి రూపాయలను ఐదు సంవత్సరాల కాలం లోఖర్చు చేస్తుంది అని,ప్రతి సంవత్సరానికి 20 లక్షలు,వీటిలో ప్రతి విద్యార్థిని విజ్ఞాన విహారయాత్రకు తీసుకెళ్తుంది అని, ఏకరూపదుస్తులను,ఉచిత పాఠ్య పుస్తకాలను,సైన్స్ మ్యాథ్స్ లాబరేటరీలను,విద్యార్థుల క్రమ శిక్షణ కోసం, ఎన్.సి.సి, చేస్తుంది లాంటి అనేక ప్రత్యేక కార్యక్రమాలతో పాటు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలు,రుచికరమైన పౌష్టికమైన భోజనం డిజిటల్ క్లాసుల రూమ్ లు లాబరేటరీలు ఏర్పాటు, చేయడం జరుగుతుందని తెలియజేశారు.విద్యార్థు లు వీటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు భావి భారతంలో ఉత్తమపౌరులుగా,పారిశ్రామికవేత్తలుగా వాణిజ్య వేత్తలుగా యువతను ప్రేరేపించే విధంగా నిలవాలని నర్సంపేట భారతీయ జనతా పార్టీ పిలుపునిస్తుంది అని అంతేకాకుండా ఈ ప్రాంతంలో పాఠశాలను ఎంపికకు కృషిచేసిన పాఠశాల ప్రిన్సిపాల్ కి ఉపాధ్యాయుల బృందానికి బిజెపి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ పథకానికి మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి నర్సంపేట భారతీయ జనతా పార్టీ ధన్యవాదాలు తెలియజేస్తుంది అని తెలియజేశారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ద్వారా అటల్ దిక్కరింగ్ ల్యాబ్ ల కోసం పది లక్షల రూపాయల నిధులను కూడా అనేక పాఠశాలకు మంజూరు చేసింది రాష్ట్ర ప్రభుత్వం పీఎం శ్రీ ఎంపికైన పాఠశాలకు కూడా నిర్వహణ నిధులు ప్రతి ఏటా ఇచ్చినట్టుగానే ఈ విద్యా సంవత్సరం కూడా ఇవ్వాలని నర్సంపేట భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందిఅని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దామరుప్పుల శేఖర్,జిల్లా కౌన్సిల్ సభ్యులు దుంక దువ్వ రంజిత్, సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య,బీజేవైఎం నాయకులు జూలూరి మనీష్ గౌడ్ జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు,సీనియర్ నాయకులు మురహరి విజయ్ మండల బీజేవైఎం అధ్యక్షులు కొంకటి నవీన్ రెడ్డి,భానోత్ రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.

## ఉపవాసం భగవంతుని అనుగ్రహం పొందేందుకు ఓ మార్గం: మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్

- భీమారం వీరేశం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు





**తొలి అక్షరం/ఫరూఖ్ నగర్, మార్చ్17:** ఇస్లాం మతం ప్రకారం రంజాన్ మాసంలో ఉపవాసం చేసే వారు భగవంతుని అనుగ్రహం పొందుతారని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అభిప్రాయపడ్డారు. సోమవారం ఫరూఖ్ నగర్ మండలం చించోడు గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు భీమారం వీరేశం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న అనంతరం మాట్లాడారు. ఇఫ్తార్ విందులో తోటి వారికి కూడా భోజనాన్ని అందించడం సంప్రదాయమని, సూర్యస్త సమయంలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం మంచినీళ్లు, ఖర్జూర పండును తిని ఉపవాస దీక్షను విరమించడం రంజాన్ మాస సంప్రదాయమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంత ప్రజలు భిన్నత్వంలో ఏకత్వంలా, మతాలకతీతంగా పర్వదినాలను జరుపుకోవడం ఇక్కడి సంస్కృతి అని అభిప్రాయపడ్డారు. ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసేందుకు భీమారం వీరేశం ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. మరో మరో ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచులు దామోదర్, మోబిన్ ఘోరీ, చంద్రశేఖర్, యాదయ్య, నాయకులు వీరేశం గుప్తా, వెంకట్ రెడ్డి, బిశ్వ రామకృష్ణ, నగరం శ్రీను, బాలరాజు, రవీందర్ గౌడ్, యాదయ్య, మహమూద్, సలీం తదితరులు, గ్రామస్థులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) మామిడి తోట కాపు వేలం



**తొలిఅక్షరం/మార్చి17,(నర్సంపేట):** నర్సంపేట పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) ఆవరణలో గల మామిడి తోట ప్రస్తుత సంవత్సర కాపును వేలం వేయుటకు కమిటీ సభ్యులు నిర్ణయించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ ఒక ప్రకటనలో తెయచేసారు ఈ యొక్క వేలంలో ఎవరైనా పాల్గొనాలి అనుకున్న వారు. ఈనెల 18న మధ్యాహ్నం 2 గం. కళాశాలలో హాజరు కావాలని తెలియజేశారు.ఇతర వివరాలకు 9849343206 నెంబరులో సంప్రదించగలరు అని తెలిపారు.

## మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో పాల్గుణ మాసం సంకష్టహర చతుర్థి వేడుకలు

- ముఖ్య అతిథులుగా హాజరైన షాద్ నగర్ పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, మహేశ్వరి దంపతులు, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి రమేష్




**తొలి అక్షరం/షాద్ నగర్, మర్చి17:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణం 20వ వార్డు వినాయక గంజ్ లోని గణేష్ దేవాలయం లో పట్టణ సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం పాల్గుణ మాసం బహుళ చవితి సంకష్ట హర చతుర్థి పూజలు చేసినారు. తదనంతరం శివయ్యకు ప్రత్యేక పూజ అర్చన నిర్వహించారు. ఇట్టి పూజ కార్యక్రమంలో ముఖ్య అతితులుగా షాద్ నగర్ పట్టణ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కొందూటి నరేందర్, మహేశ్వరి దంపతులు, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ప్రేమ్ సాయి కుమార్, బండారి భరద్వాజ్, బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్,అభిలాష్, గోపాల్,అమరలింగేశ్వర ప్రవీణ్, ఆగిరు కృష్ణయ్య దంపతులు, శ్రీధర్, బిక్కుమల్ల శ్రీకాంత్ దంపతులు, కాంగ్రెస్ నాయకుడు కత్తి శేఖరప్ప, ఆలయ ట్రస్ట్ సభ్యులు శంకర్ లాల్ లాహోటి, గోవింద్, గజవాడ నరసింహులు, చగన్, మహావీర్, భరత్, నందు, రాజేష్ మాలాని, ఆలయ పూజారి పండిట్ రాజన్ శాస్త్రి,విష్ణు శాస్త్రి, మహిళలు పాల్గొన్నారు.

## షాద్ నగర్ పట్టణంలోని బాలాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో వ్యక్తి మృతి

- గత శుక్రవారం జ్వరం దగ్గు జలుబుతో హాస్పిటల్లో అడ్మిట్ అయిన సామ్య నాయక్
- కేశంపేట మండలం కోనాయిపల్లి తండాకు చెందిన సామ్యా నాయక్
- గుట్టు చప్పుడు కాకుండా చనిపోయిన విషయం దాచిపెట్టి ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు
- ఆగ్రహించిన బంధువులు బాలాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ముందు ధర్నా






**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్17:** బాధితుల కథనం ప్రకారం కేశంపేట మండలం కోనాయిపల్లి తండాకి చెందిన సామ్యా నాయక్(53) అనే వ్యక్తి గత శుక్రవారం జ్వరం,దగ్గు,జలుబు తో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం షాద్నగర్ పట్టణంలోని బస్టాండ్ కు ఎదురుగా ఉన్న బాలాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో అడ్మిట్ కావడం జరిగిందని. గత రెండు రోజులుగా దాదాపు 50 వేల రూపాయలు కట్టించుకొని వైద్యం అందిస్తున్నారు. అయితే గత రెండు రోజులుగా సామ్యా నాయక్ ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో ఆందోళన చెందుతున్న కుటుంబ సభ్యులు మీ వల్ల కాకపోతే పేషెంట్ ను మాకు అప్పగించండి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని పెద్ద హాస్పిటల్స్ కు తీసుకపోతామని కుటుంబ సభ్యులు చెబుతున్న పర్వాలేదు సామ్యా నాయక్ ఆరోగ్యం నిలకడగానే ఉంది మరో రెండు రోజుల్లో డిశ్చార్జ్ చేస్తాం మీరు ధైర్యంగా ఉండండి అనే భరోసా ఇచ్చారని కుటుంబ సభ్యులు అంటున్నారు. అయితే ఆదివారం సాయంత్రం 8 గంటలకు వ్యక్తి ఆరోగ్యం బాగా క్షీణించిందని హడావిడి చేసి కుటుంబ సభ్యులను హాస్పిటల్ నుంచి కిందికి పంపించి సామ్యా నాయక్ ను బాలాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నుండి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని దాదాపు రెండు గంటలు నిరీక్షణ తర్వాత సామ్యా నాయక్ ఆరోగ్యం విషమించడం వలన చనిపోయాడని మీకు ఆ డెడ్ బాడీ కావాలంటే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చూడొచ్చని తాపీగా సమాధానం ఇస్తున్నారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. అయితే సామ్య నాయక్ హాస్పిటల్ లో జాయిన్ చేసిన రోజు నుంచి ఇప్పటివరకు దాదాపు 50 వేల రూపాయలు చెల్లించడం జరిగిందని అన్ని డబ్బులు చెల్లించిన మాకు శవాన్ని అప్పగించారని కుటుంబ సభ్యులు రోదిస్తున్నారు. సామ్య నాయక్ మృతికి కారణమైన బాలాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం పై కేసులు పెట్టాలని తమకు న్యాయం జరిగే వరకూ ఇక్కడి నుంచి కదిలేదిలేదని భీష్మించుకు కూర్చున్నారు. చివరకు పోలీసులు కల్పించుకొని మృతుడి కుటుంబానికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారని తెలిసింది. అయితే సోమవారం ఉదయం జరిగిన నాటకీయ పరిణామాలు లంబాడా నాయకుల రంగ ప్రవేశంతో అటు బాలాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం ఇటు మృతుని కుటుంబ సభ్యులు పరస్పరం కేసులు నమోదు చేసుకున్నట్లు తెలిసింది. కానీ చివరకు సమస్య సద్దుమణిగి మృతుని కుటుంబ సభ్యులు షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రి నుండి సామ్యా నాయక్ మృతదేహాన్ని తీసుకెళ్లినట్లు తెలిసింది. కానీ షాద్నగర్ పోలీస్ స్టేషన్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన నాటకీయ పరిణామాలతో ఇద్దరి మధ్య ఏ చర్చలు నడిచాయన్న విషయం తెలియ రాలేదు కానీ మృతుని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించిన తర్వాత సమస్యకు ఒక పరిష్కారం లభించినట్లు తెలిసింది.

## బీసీల బిల్లు రాష్ట్రానికే కాదు ఈ దేశానికి ఆదర్శం

- రేవంత్ రెడ్డి ధైర్యం శాసనసభలో బిల్లు ఆమోదం
- రాష్ట్రంలోని బీసీలు అందరూ రేవంత్ రెడ్డికి మరియు కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటారు
- గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో బీసీలకు టిఆర్ఎస్ ఎంతో అన్యాయం చేసింది
- పదేళ్లలో బీసీలకు జరగని న్యాయం 15 నెలలలోనే కాంగ్రెస్ నెరవేర్చింది
- బీసీ బిల్లు ఆమోదంపై కాంగ్రెస్ పార్టీకి మరియు రేవంత్ రెడ్డికి సోనియా గాంధీకి రాహుల్ గాంధీకి అభినందనలు తెలియజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి



**తొలి అక్షరం/కొందుర్గ్,మార్చ్17:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వంలో సువర్ణ అక్షరాలతో లిఖించదగినటువంటి చారిత్రాత్మకమైన 42 శాతం బీసీ బిల్లు శాసనసభలో ఆమోదం పొందింది. గడిచిన అసెంబ్లీ ఎన్నికల కన్నా ముందునుండే ప్రియతమ నేత రాహుల్ గాంధీ బీసీలలో కుల గణన జరగాలని తద్వారా బీసీలకు న్యాయం జరుగుతుందని ఎన్నో సభలలో ప్రసంగించారు, ఆయన ప్రసంగానికి అనుగుణంగానే తెలంగాణ రాష్ట్ర ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే మొట్టమొదటిసారిగా బీసీ కులగణన ప్రారంభించి, కుల గణనను పూర్తి చేసి నేడు శాసనసభలో దానిని ఆమోదింపజేసి పూర్తిగా చట్టబద్ధం చేశారు. 42% బీసీ రిజర్వేషన్ అమలు కావడం పట్ల కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, వారి సతీమణి మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన 10 ఏళ్ల గత ప్రభుత్వంలో బీసీలను పట్టించుకున్న పాపాన పోలేదని, కేవలం 15 నెలల కాలంలోనే ఇచ్చిన మాట ప్రకారం మాట నిలబెట్టుకుని, శ్రీమతి సోనియా గాంధీ , మరియు రాహుల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా బీసీ బిల్లును శాసనసభలో ఆమోదింప చేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనతేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు ఏంమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఏఐఎస్ఎఫ్ 2025 డైరీ ఆవిష్కరణ

- దేశంలోని మొట్టమొదటి విద్యార్థి సంఘం (ఏఐఎస్ఎఫ్)
- విద్యార్థుల హక్కుల కోసం పోరాడేందుకు విద్యార్థి సంఘాలు అవసరం
- ఏఐఎస్ఎఫ్ 2025 డైరీని ఆవిష్కరిస్తున్న మండల విద్యాధికారి ఎంఈఓ
- మనోహర్,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ చవాన్ ఉపాధ్యాయుల బృందం
- ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్
- అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్)




**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్17:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ నియోజకవర్గం ప్రభుత్వ ఫరూక్ నగర్ బాయ్స్ స్కూల్లో ఏఐఎస్ఎఫ్ అఖిల భారత విద్యార్థి సమైక్య రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ ఆధ్వర్యంలో 2025 డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మనోహర్, ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పవన్ చవన్, రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ ఉపాధ్యాయుల బృందం మాట్లాడుతూ,, దేశ స్వతంత్రం కోసం 1936 ఆగస్టు 12న ఆవిర్భవించిన భారత దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం ఏఐఎస్ఎఫ్ నిరంతరం పోరాడుతుందన్నారు. అదేవిధంగా విచారణ సమస్యలు పరిష్కారం కోసం అసమాన తల లేని సమాజ నిర్మాణం కోసం సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తూ సమ సమాజాన్ని స్థాపించడం కోసం కృషి చేస్తుందన్నారు. ఎక్కడ విద్యార్థికి అన్యాయం జరిగిన మేమున్నాము అని ముందు నడిచే ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అఖిల భారత విద్యార్థి సమైక్య అని కోరారు. ఏఐఎస్ఎఫ్ 2025 వ సంవత్సరం డైరీని రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం హెచ్ఎం శైలజ, శంకరయ్య, తిరుపతి రెడ్డి ఏఐఎస్ఎఫ్ షాద్నగర్ డివిజన్ నాయకులు శ్రీను, రాజేష్, అరుణ్, రాహుల్, సునీల్ ప్రకాష్, మరియు తదితరులు ఉపాధ్యాయుల బృందం విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టడం హర్షణీయం



**తొలి అక్షరం/వనపర్తి :** ప్రతాప్ రెడ్డి గొప్ప సాహితీవేత్తవనపర్తి తొలి ఎమ్మెల్యే కూడా రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి తెలుగు యూనివర్సిటీకి గొప్ప సాహితీవేత్త, వనపర్తి నియోజకవర్గం తొలి ఎమ్మెల్యే సురవరం ప్రతాప్ రెడ్డి గారి పేరు పెట్టడం హర్షణీయం అని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు.సురవరం ప్రతాప్ రెడ్డి రచించిన " ఆంధ్రుల సాంఘిక చరిత్ర " అనే గొప్ప గ్రంథానికి కేంద్ర సాహిత్య అకాడమీ పురష్కారం ప్రధానం చేసిందని చిన్నారెడ్డి గుర్తు చేశారు. గోల్కొండ పత్రిక ద్వారా ప్రజలను జాగృత పర్చిన గొప్ప సంపాదకులు సురవరం ప్రతాప్ రెడ్డి అని చిన్నారెడ్డి కొనియాడారు.తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి గారి పేరు పెట్టాలన్న వనపర్తి నియోజకవర్గం ప్రజల చిరకాల కోరిక అసెంబ్లీ తీర్మాణంతో నెరవేరిందని చిన్నారెడ్డి గారు అన్నారు.లితెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి రాష్ట్ర కేబినెట్ కు, అసెంబ్లీ సభ్యులకు చిన్నారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## కెవిపిఎస్ ఆద్వర్యంలో వినతి పత్రం

- ఎస్సీ, ఎస్టీల తరుపున అసెంబ్లీలో గొంతు విప్పాలని ఎమ్మెల్యేలకు వినతి




**తొలి అక్షరం/సంగారెడ్డి మార్చి 17:** ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా ఖర్చు చేయాలని, చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో భాగంగా అంబేద్కర్ అభయహస్తం కింద 12 లక్షల రూపాయలు ఇవ్వాలని దళిత అభివృద్ధి శాఖకు తక్షణమే మంత్రి నియమించాలని అసెంబ్లీలో దళిత వాణి వినిపించాలని కోరుతూ సామాజిక సంఘాల ఆధ్వర్యంలో సిపిఐ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుకి అంబర్ పేట టిఆర్ఎస్ శాసనసభ్యులు కాలేరు వెంకటేష్ కి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు హైదరాబాద్ నగర కార్యదర్శి బి సుబ్బారావు డిడిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ రాష్ట్ర నాయకురాలు పులి కల్పన మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రాంప్రసాద్ పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎస్ శివలింగం దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి నరసింహ తెలంగాణ అసంఘటిత రంగ కార్మికుల సమాఖ్య రాష్ట్ర నాయకులు కే సి ఎస్ ప్రసాద్ తదితరులు


## జూబ్లీ మార్కెట్‌లో తనిఖీలు చేసిన కమిషనర్ అశ్విని తానాజీ వాకడే



**తొలి అక్షరం/హనుమకొండ, మార్చి 17:** జూబ్లీ మార్కెట్లో శానిటేషన్ నిర్వహణ పనులను, శానిటేషన్ సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్, చెత్త తరలింపు ట్రాక్టర్ల లాగ్ బుక్, స్వీపింగ్ మిషన్ల సంబంధిత లాగ్ బుక్లను గ్రేటర్ వరంగల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెత్త తరలింపు, శానిటేషన్ నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు కమిషనర్ పలు సూచనలను చేశారు. కమిషనర్ వెంట అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుమలకు వెళ్లే తెలంగాణ భక్తులకు టీటీడీ గుడ్ న్యూస్

- తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలు చెల్లుబాటు - ఎపి సిఎమ్ చంద్రబాబు టిటిడికి ఆదేశాలు

**తొలి అక్షరం/తిరుమల ,17:** తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే తెలంగాణ ప్రజాప్రతినిధులకు టీటీడీ శుభవార్త చెప్పింది. శ్రీవారి దర్శనానికి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు కూడా శ్రీవారి దర్శనం కల్పించాలని టీటీడీ నిర్ణయం తీసుకుంది. మార్చి 24 నుంచి ఈ విధానం అమలు చేయనున్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు.. తెలం గాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనం కల్పించాలని టీటీడీ నిర్ణయించింది. భాగంగా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సంబంధించి.. తెలంగాణ ప్రజాప్రతినిధుల నుంచి సిఫార్సు లేఖలను వారంలో రెండు రోజులు మాత్రమే అనుమతిస్తారు. ఒక సిఫార్సు లేఖపై ఆరుగురికి అవకాశం ఉంది.

## నేడు కలెక్టరేట్‌లో రక్తదాన శిబిరం

**తొలి అక్షరం/హనుమకొండ, మార్చి 17:** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మొదటి అంతస్తులోని జిల్లా ఖజానా కార్యాలయం ప్రాంగణంలో నేడు (మంగళవారం) రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఖజానా అధికారి ఆకవరం శ్రీనివాస్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తలసేమియా బాధితుల కోసం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో ఔత్సాహికులు, రక్త దాతలు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. రక్తదాతలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. మంగళవారం ఉదయం 9:30 గ.కు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారని డీటీవో శ్రీనివాస్ కుమార్ పేర్కొన్నారు.



# వార్2 సినిమా రిలీజ్ డేట్ కన్ఫామ్

**• ఆగస్టు 14న రిలీజ్ చేస్తామని సినీవర్గాల వెల్లడి**

ఆర్ఆర్ఆర్ సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఎన్టీఆర్ ఆ తర్వాత దేవర అనే సినిమా చేశాడు. ఈ సినిమా మంచి విజయం సాధించింది. ఇక వార్2 చిత్రంతో బాలీవుడ్ ఎంట్రీ కూడా ఇచ్చాడు. ఇందులో బాలీవుడ్ టాప్ హీరో హృతిక్ రోషన్ తో కలిసి నటిస్తున్నాడు. ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తూ వస్తున్నారు. అయితే వారి ఎదురుచూపులకి మేకర్స్ ఫులిస్టాప్ పెట్టారు. యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్ గురించి ఓ నెటిజన్ పోస్ట్ పెడుతూ 'వార్ 2' మూవీ గురించి ప్రస్తావించాడు. దీనిపై సదరు నిర్మాణ సంస్థ స్పందిస్తూ గుడ్ న్యూస్ చెప్పింది మేము వార్ 2 మార్కెటింగ్ ప్రారంభించక ముందే అద్భుతంగా సెటప్ చేశారు. ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాది ఆగస్ట్ 14న థియేటర్లలో అల్లకల్లోలం సృష్టిస్తుంది అంటూ పోస్ట్‌లో రాసుకొచ్చారు. దీంతో అభిమానుల ఆనందం హద్దులు దాటింది. ఇద్దరు పవర్ ఫుల్ హీరోస్ తెరపై జంటగా కనిపిస్తే ఆ సందడి పీక్స్‌లో ఉంటుంది. హృతిక్, ఎన్టీఆర్ పర్‌ఫార్మెన్స్ చూడడానికి రెండు కళ్లు సరిపోవు అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ఇండిపెండెన్స్ డే స్పెషల్‌గా ఆగస్టు 14న రిలీజ్ చేస్తారని ఎప్పటి నుంచో ప్రచారం సాగుతోంది. అయితే, ఇటీవల హృతిక్ రోషన్‌కు గాయం కావడంతో షూటింగ్‌కు బ్రేక్ పడిందని.. అనుకున్న టైంకు మూవీ రిలీజ్ కాదేమో అనే అనుమానాలు నెలకొనగా, ఎట్టకేలకి క్లారిటీ వచ్చేసింది. హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా తెరకెక్కిన స్పై థ్రిల్లర్ మూవీ 'వార్ కాగా, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించింది. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్‌గా వార్ 2 వస్తోంది. ఈ సినిమాలో ఎన్టీఆర్, హృతిక్ ప్రధాన పాత్రలు పోషిస్తుండగా.. ఎన్టీఆర్ రా ఏజెంట్‌గా కనిపించనున్నట్లు సమాచారం. అయితే, ఏజెంట్ పాత్రలన్నింటి కంటే డిఫరెంట్‌గా ఈ మూవీలో ఎన్టీఆర్ పాత్ర ఉండనున్నట్లు సినీ వర్గాల సమాచారం. ఈ మూవీతోనే ఎన్టీఆర్ బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తుండగా.. ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నారు. షూటింగ్ చివరి దశలో ఉన్నట్టు తెలుస్తుంది. ఇక ఈ మూవీ తర్వాత ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ చిత్రం షూటింగ్‌లో పాల్గొననున్నట్లు తెలుస్తోంది.

# నిరాశలో నిధి అగర్వాల్



నిధి అగర్వాల్ సినిమాలు రెండు వాయిదా

అందాల భామ నిధి అగర్వాల్ నిరీక్షణకు ఇంకాస్తంత టైమ్ పట్టక తప్పడం లేదు. తెలుగులో చేస్తున్న రెండు పాన్ ఇండియా సినిమాలు వాయిదా మీద వాయిదా పడటంతో అమ్మడు కాస్తంత నిరాశకు లోనవుతున్నట్టు తెలుస్తోంది. ఆ మధ్య ఒకే రోజున రెండు పాన్ ఇండియా సినిమాల్లో ఇటు తెలంగాణ, అటు ఆంధ్రా మధ్య చక్కర్లు కొడుతున్నారంటూ నిధి సోషల్ మీడియా వేదికగా తన హర్షాన్ని వెలిబుచ్చింది. తెలుగులో చేస్తున్న ఈ రెండు కూడా క్రేజీ ప్రాజెక్ట్స్ కావడంతో తప్పకుండా తనకు మరోసారి ఈ సినిమాలతో జాతీయ స్థాయిలో క్రేజ్ వస్తుందని నిధి భావించింది. ఇప్పటికే అనేక పర్యాయాలను వాయిదా పడిన పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు' మూవీని మే 9న విడుదల చేయబోతున్నట్టు మేకర్స్ తెలిపారు. ఇక మరో పాన్ ఇండియా మూవీ 'ది రాజా సాబ్' విడుదల ఎప్పుడనేది ప్రశ్నగా మారిపోయింది. ఎందుకంటే నిజానికి ఆ సినిమాను ఏప్రిల్ 10న విడుదల చేయాల్సి ఉంది. కానీ గ్రాఫిక్స్ అనుకున్న సమయానికి పూర్తి కాకపోవంతో దానిని జూన్ లేదా జులైకు వాయిదా వేస్తారని సమాచారం. కానీ అదీ ఖచ్చితంగా మేకర్స్ చెప్పడం లేదు. ఏప్రిల్ 10న 'రాజా సాబ్' రాదనే నమ్మకంతో సిద్ధు జొన్నలగడ్డ 'జాక్' మూవీని, ప్రదీప్ మాదిరాజు 'అక్కడ అమ్మాయి - ఇక్కడ అబ్బాయి' సినిమాను విడుదల చేస్తున్నారు. ఇక హిందీ అనువాద చిత్రం 'జాట్' , తమిళ అనువాద చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తెలుగులోనూ వస్తున్నాయి. 2022 జనవరి 15న వచ్చిన 'హీరో' సినిమా తర్వాత ఇంతవరకూ నిధి అగర్వాల్ నటించిన మరే చిత్రమూ తెలుగులో విడుద ల కాలేదు. దాంతో మూడేళ్ళుగా ఈ రెండు ప్రాజెక్ట్స్ మీదనే ఎక్కువ ఫోకస్ పెట్టింది. 'ది రాజా సాబ్'లో మరికొందరు కథానాయికలు ఉన్నా... 'హరిహర వీరమల్లు'లో మాత్రం నిధి అగర్వాల్ సోలో హీరోయిన్. పైగా తాజాగా విడుదలైన రిలీజ్ డేట్ పోస్టర్ లో గుర్రమెక్కి ఉన్న నిధి ఫోటోను చూస్తే... ఆమె ఇందులో భారీ యాక్షన్ సన్నివేశాలలోనూ నటించినట్టు అర్ధమౌతోంది. మరి ఈ రెండు సినిమాలతో ఆమె ఆశించిన గుర్తింపు దక్కుతుందేమో చూద్దాం.

# అర్జున్ సన్నాఫ్ వైజయంతిలో పవర్‌ఫుల్ రోల్‌లో విజయశాంతి




నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం అర్జున్ సన్నాఫ్ వైజయంతి . కొత్త దర్శకుడు ప్రదీప్ చిలుకూరి తెరకెక్కిస్తున్న ఈ మాస్ యాక్షన్ డ్రామాలో సాయి మంజ్రేకర్ హీరోయిన్‌గా నటించగా.. లేడీ సూపర్ స్టార్ విజయశాంతి ప్రధాన పాత్రలో నటిస్తోంది. కర్తవ్యం సినిమాలో విజయశాంతి పేరు వైజయంతి కాగా ఇప్పుడు ఈ సినిమాలో కూడా అదే పేరు పెట్టారు. ఈ మూవీలో విజయశాంతి ఐపీఎస్ ఆఫీసర్ గానే కనిపిస్తోంది. ఎవరు తప్పు చేసినా వదిలిపెట్టని వైజయంతి కొడుకు విషయంలో ఏం చేసింది అనే కోణంలో సాగే కథలా సినిమా ఉంటుందని టీజర్‌ని చూస్తే అర్ధమవుతుంది. 10 సంవత్సరాల నా కెరీర్ లో ఇలాంటి ఎన్నో ఆపరేషన్స్.. కానీ చావుకు ఎదురెళ్తున్న ప్రతీసారి నా కళ్ల ముందు కనిపించే ముఖం.. నా కొడుకు అర్జున్ అంటూ విజయశాంతి వాయిస్ ఓవర్ తో ఈ టీజర్ మొదలైంది. విజయశాంతి వైజయంతి అనే పవర్ ఫుల్ పోలీసాఫీసర్ గా కనిపించగా.. ఆమె కొడుకు పాత్రలో కళ్యాణ్ రామ్ కనిపించాడు. నెక్స్ట్ బర్త్ డే నాటికి పోలీస్ గా ఖాకీ డ్రెస్ లో చూడాలని వైజయంతి తన కొడుకుని కోరుతుంది. కాని లాఠీ చేతపట్టాల్సిన అర్జున్.. కొన్ని అనుకోని పరిస్థితుల్లో కత్తి పట్టుకొని రౌడీల మీద యుద్ధానికి బయలుదేరినట్లు టీజర్ లో చూపించారు. టీజర్‌లో అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఎలివేట్ అయ్యేలా కట్ చేశారు. అయితే హీరోయిన్ ను పూర్తిగా సైడ్ చేశారు. విజయశాంతి చెప్పిన డైలాగ్స్ చూస్తే ఆమెకి కొడుకు అంటే ఎంత ఇష్టమో అర్ధమవుతుంది. తల్లీ కొడుకుల మధ్య ప్రేమ, వైరం, ఎమోషన్స్, సెంటిమెంట్ నేపథ్యంలో చిత్రాన్ని తెరకెక్కించినట్టు అర్ధమవుతుంది. ఏది ఏమైన టీజర్ సినిమాపై బోలెడన్ని అంచనాలు పెంచేసింది. మీరు టీజర్‌పై ఓ లుక్కేయండి.



# అవకాశాలు పెరిగిన కయాదు లోహర్

చిన్న సినిమాలు ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి మంచి విజయాలను అందుకుంటున్నాయి. అలాంటి సినిమాల్లో డ్రాగన్ సినిమా ఒకటి. కోలీవుడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ నటించిన ఈ చిత్రాన్ని తెలుగులోనూ రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో అందాల భామ కయాదు లోహర్ పేరు మారుమ్రోగింది. చిన్న సినిమాలు ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి మంచి విజయాలను అందుకుంటున్నాయి. అలాంటి సినిమాల్లో డ్రాగన్ సినిమా ఒకటి. కోలీవుడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ నటించిన ఈ చిత్రాన్ని తెలుగులోనూ రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో అందాల భామ కయాదు లోహర్ పేరు మారుమ్రోగింది. ఈ అమ్మడి అందానికి కుర్రకారు ఫిదా అయ్యారు. యూత్ ఫుల్ ఎంటర్టైనర్ గా వచ్చిన డ్రాగన్ సినిమాతో కయాదు లోహర్ అడియన్స్ హృదయాలను కొల్లగొట్టింది. ఇప్పుడు ఎక్కడ చూసినా ఈ చిన్నదాని పేరే వినిపిస్తుంది. సినిమాలో అమ్మడి లుక్స్, యాక్టింగ్ అంతా పర్ఫెక్ట్‌గా అనిపించింది. అమ్మడి ఫీచర్స్ చూసిన ఎవరైనా సరే స్టార్ మెటీరియల్ అనేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ చిన్నది తెలుగులోకి అడుగుపెట్టనుందని తెలుస్తుంది. గతంలో ఓ తెలుగు సినిమాలో నటించింది. ఇప్పుడు మరో తెలుగు సినిమాలోనూ నటిస్తుందని అంటున్నారు. డ్రాగన్ సినిమా పుణ్యమా అని కయాదు లోహర్ కు క్రేజీ ఆఫర్స్ క్యూ కడుతున్నాయి. తెలుగులో ఇప్పటికే రెండు సినిమాలకు సైన్ చేసిందని తెలుస్తుంది.




# సల్మాన్‌తో నటించడం ఆనందంగా ఉంది : రష్మిక

బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ హీరోగా ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'సికందర్'. ఇందులో సల్మాన్ సరసన రష్మిక కనిపించనున్నారు. ఇటీవల హోలీ సందర్భంగా ఈ సినిమా నుంచి 'భం భం భోలే శంకర' అనే పాటను విడుదల చేశారు. ఈ మధ్యనే విడుదల చేసిన పాట యూట్యూబ్‌ను షేక్ చేసింది. ఇందులో సల్మాన్, రష్మిక స్టెప్పులు అలరించాయి. మధ్యలో కాజల్ అగర్వాల్ తళుక్కున మెరిసింది. ఈ పాట మిలియన్‌ల వ్యూస్‌తో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా ఆ పాట బీటీఎస్‌ను చిత్రబృందం విడుదల చేసింది. బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ హీరోగా ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'సికందర్'. ఇందులో సల్మాన్ సరసన రష్మిక కనిపించనున్నారు. ఇటీవల హోలీ సందర్భంగా ఈ సినిమా నుంచి 'భం భం భోలే శంకర' అనే పాటను విడుదల చేశారు. ఈ మధ్యనే విడుదల చేసిన పాట యూట్యూబ్‌ను షేక్ చేసింది. ఇందులో సల్మాన్, రష్మిక స్టెప్పులు అలరించాయి. మధ్యలో కాజల్ అగర్వాల్ తళుక్కున మెరిసింది. ఈ పాట మిలియన్‌ల వ్యూస్‌తో సోషల్ మీడియా లో ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా ఆ పాట బీటీఎస్‌ను చిత్రబృందం విడుదల చేసింది. రష్మిక మాట్లాడుతూ.. సల్మాన్‌ఖాన్‌తో నటించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.



# పెళ్లి తర్వాత స్పీడ్ పెంచిన కీర్తిసురేష్



సినీరంగంలో హీరోయిన్ కీర్తి సురేష్ కు మంచి క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఈ అమ్మడి అందానికి అభినయానికి అందరూ ఫిదా అవ్వాల్సిందే. తెలుగులో మహానటి సినిమాతో ఉత్తమ నటిగా ఏకంగా జాతీయ అవార్డ్ అందుకుంది. సినీరంగంలో హీరోయిన్ కీర్తి సురేష్ కు మంచి క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఈ అమ్మడి అందానికి అభినయానికి అందరూ ఫిదా అవ్వాల్సిందే. తెలుగులో మహానటి సినిమాతో ఉత్తమ నటిగా ఏకంగా జాతీయ అవార్డ్ అందుకుంది. ఇటీవలే బేబీ జాన్ సినిమాతో హిందీ సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. కీర్తి సురేష్ తల్లిదండ్రులు ఇద్దరూ సినీరంగానికి చెందినవారే. ఆమె తండ్రి ప్రముఖ నిర్మాత కాగా.. తల్లి ఒకప్పటి నటి. బాలనటిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కీర్తి.. మలయాళంలో మూడు సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించింది. ఆ తర్వాత గీతాంజలి సినిమాతో హీరోయిన్ గా మారింది. తెలుగులో రామ్ పోతినేని సరసన నేను శైలజ సినిమాతో హీరోయిన్ గా పరిచయమైంది. ఆ తర్వాత టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమెకు ఆఫర్స్ క్యూ కట్టాయి. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం టాప్ హీరోయిన్ గా దూసుకుపోతున్న కీర్తి.. ఇటీవలే పెళ్లి చేసుకుంది. పెళ్ళికారణంగా సినిమాలకు చిన్న బ్రేక్ ఇచ్చిన ఈ చిన్నది. ఇప్పుడు వరుస సినిమాలతో బిజీగా మారనుంది. అంతే కాదు పెళ్లి తర్వాత వరుస ఫోటో షూట్స్ తో మతిపోగొడుతోంది. తాజాగా కొన్ని గ్లామరస్ ఫోటోలు వదిలింది ఈ చిన్నది.